సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
అన్నమయ్య
మంగళవారం | 17 జూన్ 2025
పేజీలు 8







# హెచ్చరించినదెవరు?

- కబ్జా స్థలంలో రెవెన్యూ హెచ్చరిక బోర్డులు
- పీకి పడేసి కంచె వేసేసిన ఓ కుటుంబం
- మరో కుటుంబం ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోని అధికారులు
- ఎవరు ఎవరిని హెచ్చరించారో అర్థం కాని పరిస్థితి
- మరో కబ్జా కథ రాజుకుంటది..!

తెలిసో తెలియకో రెండు సెంట్ల భూమి కబ్జా చేసినా నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైల్లో పెట్టించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం. అందువల్లే కబ్జాలకు పాల్పడితే పదేళ్లకు పైగా జైలు శిక్ష పడేలా చట్ట సవరణ కూడా చేశారు. అయినప్పటికీ కబ్జాదారుల్లో భయం కనిపించడం లేదనడానికి ఒక్క అన్నమయ్య జిల్లాలోనే లెక్కలేనన్ని ఉదంతాలు ఉన్నాయి. ఇక్కడ చెప్పబోయేది తాజాగా చోటుచేసుకున్న ఇంకోటి అంతే!



2లో



## బద్వేల్ ఎన్నికల పరిశీలకునిగా పంతగాని



రైల్వే కోడూరు,మేజర్ న్యూస్: బద్వేల్ (ఎస్సీ)నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు, రైల్వే కోడూరు నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ ని నియమిస్తూ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా పంతగాని నరసింహాప్రసాద్ మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

## వైసీపీ నాయకులు బహిరంగ క్షమాపణలు చెప్పాలి

- ఆరోపణలు నిరూపించే దమ్ము వైసీపీకి ఉందా?
- వైసీపీ దిగజారుడు తనాన్ని ప్రజలు గమనిస్తున్నారు
- తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారు
- ఆరోపణలు నిరూపించకపోతే బహిరంగ్గంగా క్షమాపణ చెప్పాలి
- తల్లికి వందనం,,,బిడ్డల విద్యకు వరం
- మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం మాది
- ప్రతి కుటుంబంలో ప్రతి బిడ్డా చదువుకోవాలి
- రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు



రాజంపేట,మేజర్ న్యూస్: ఆరోపణలు నిరూపించే దమ్ము వైసీపీ కి ఉందా అని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ దిగజారుడు రాజకీయాలకు చేస్తున్న తప్పుడు ఆరోపణలే నిదర్శనమని,ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ బుద్ధి మారలేదని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానంలో ఒకటైన తల్లికి వందనం పేరుతో చదువుకుంటున్న ప్రతి బిడ్డకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని ఎన్నికల వాగ్దానం లో చెప్పిన మాటకు కట్టుబడి నేడు ఎంత మంది చదువుకుంటే అంతమందికి ఆర్థిక సహాయం అందజేశామని, ప్రతి బిడ్డ చదువుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వం మాదిరిగా కుటుంబంలో ఒక్కరే చదువుకునేలా ఆలోచన కూటమి ప్రభుత్వానికి లేదని, ప్రతి కుటుంబం విద్య కోసం ఇబ్బందులు పడకూడదన్నదే కుటుంబ ప్రభుత్వం ధ్యేయం అని, అందుకే ప్రతి బిడ్డ చదువు కు తల్లికి వందనం, ఒక వరం లాంటిదని ఆయన తెలియజేసారు.

**వైసీపీ భేషరతుగా క్షమాపణ చెప్పాలి,,,**

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పను మడమ తిప్పను అని చెబుతుంటాడు కానీ ఆయన చెప్పేది అమ్మ ఒడి కానీ మద్యపానం నిషేధం కానీ నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తారీఖున జాబ్ క్యాలెండర్ గాని ఎన్నో హామీలు ఇచ్చి మాట తప్పడం జరిగినది. అంతేకాకుండా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రతి బిడ్డకు వారి అకౌంట్లో 13000 రూపాయలు జమ చేసి 2000 రూపాయలు పాఠశాల అభివృద్ధికి కలెక్టర్ గారి అకౌంట్లో జమ చేస్తే ఆ విషయాన్ని వక్రీకరిస్తూ ప్రజలకు అబద్ధాలు చెబుతూ 2000 రూపాయలు నారా

మిగతా 2లో

వృద్ధురాలిని రేప్ చేసినందుకు

## ఇద్దరికి జీవిత ఖైదు

2లో



సూర్య
www.suryaa.com
మంగళవారం
17 జూన్ 2025

## ల్యాప్ ట్యాప్ లు తిరిగి ఇస్తేనే టీసీలు ఇస్తాం-షరతులు పెట్టిన హెడ్మాస్టర్ సురేంద్ర

**పీలేరు మేజర్ న్యూస్:** 2024-25వ సంవత్సరంలో పదో తరగతి పాసైన విద్యార్థులకు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ ఇవ్వాలంటే మీరు తీసుకున్న ల్యాప్ ట్యాప్‌లు వాపసు ఇవ్వాలని, పీలేరు మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఆర్ సురేంద్ర షరతులు పెట్టారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 9వ తరగతిలో చేరిన విద్యార్థులకు లాప్టాప్‌లు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ఇచ్చారు. పాఠశాల విద్యార్థులకు లాప్టాప్‌లు ఇస్తే చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానం వస్తుందని ఉద్దేశంతో పంపిణీ చేశారు. వీటి కొనుగోలుకై కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు విద్యార్థులు 9వ తరగతి 10 తరగతిలోనూ వీటిని ఉపయోగించుకోవాలని వీటిని తిరిగి ఇవ్వాలని నిబంధన పెట్టలేదు. అయితే ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేంద్ర మాత్రం విద్యార్థులకు షరతులు పెట్టడంతో వారి తల్లిదండ్రులకు దిక్కు తోచలేదు. మండల విద్యాశాఖ అధికారి ఆదేశాలు ఇస్తే మీ దగ్గర నుండి లాప్ ట్యాప్‌లు తీసుకోకుండా టీసీలు ఇస్తామని మరొక షరతు పెట్టారు. విద్యార్థి తల్లిదండ్రులు ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి దగ్గరికి వెళ్ళి విషయాన్ని చెప్పగా ఆయన వెంటనే స్పందిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఆంక్షలు పెట్టవద్దని టీసీలు ఇచ్చేయమని ఆదేశించడంతో గురుదక్షిణ తీసుకొని ఆయన టిసీలుఇస్తున్నారు. ఈ విషయంగా జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించాల్సి ఉంది.



## బస్సు ఢీకొని యువకునికి తీవ్ర గాయాలు

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఆదివారం రాత్రి స్థానిక ఉమా శంకర్ కాలనీకి చెందిన రాళ్లపల్లి మస్తాన్ కుమారుడు రాళ్లపల్లి రెడ్డి ముబారక్ (23) బస్టాండు నుండి ఇంటికి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా బెంగుళూరు నుండి కదిరి వెళ్తున్న ప్రైవేటు బస్సు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## చిట్వేలు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా నారాయణ




**చిట్వేల్,మేజర్ న్యూస్:** చిట్వేల్ మండల ఎం.ఆర్.పి.ఎస్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఇందులో భాగంగా మండల అధ్యక్షుడిగా వినుకోలు నారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరియు ఉపాధ్యక్షుడిగా దూరి శివ, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపాక శివ, కోశాధికారిగా రెడ్డి పాకు నరేంద్ర, వీరిని మండల కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కోట ధాన్యాల మాదిగ, వీరి ఆధ్వర్యంలో మండల కమిటీ వేయడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మాదికులకు ఎటువంటి కష్టం వచ్చినా నష్టం వచ్చిన మేము ఉన్నామని, భరోసా ఇస్తామని వారు తెలియపరిచారు. అలాగే మాదిగల విద్యావంతులుగా ఎదగాలని వారి చైతన్య పరిచయందుకే మందకృష్ణ మాదిగ ఎం ఆర్ పి ఎస్ ను రూపొందించడం జరిగిందని రాధాకృష్ణ తెలియపరిచారు. అలాగే అన్ని రంగాల్లో మాదికులకు సమాన హక్కు కల్పించాలని ఆ స్థాయికి ఎదగాలని ఎం.ఆర్.పి.ఎస్ పిలుపునిస్తుందని, ఊరువాడ అన్నిచోట్ల అందర్నీ మమేకం చేసుకొని అంటరానితనాన్ని రూపుమాపడమే ఎం.ఆర్ పి.ఎస్ ముఖ్య ఉద్దేశమని వారు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎలక చర్ల శివయ్య, మంద సుధాకర్, మంద నాగేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీవో ఉమా మృతి

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలుగా కోడూరు మండలంలో ఏపీవో గా కోటపాటి ఉమా మహేశ్వర రావు మృతుడు పనిచేసారు. ఇటీవల నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత బదీలలో భాగంగా ఇటీవల నెల క్రితం పెనగలూరుకు బదిలీ కావడంతో,అదే అనారోగ్య కారణాల వల్ల తిరుపతి దగ్గర మేడికో హాస్పిటల్ లో నందు చికిత్స పొందుతూ, డబ్బులు సుమాకూర్చు కోలేక, అక్కడ నుంచి స్విమ్స్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. రాజకీయ నాయకులు పలువురు హాస్పిటల్లో మృతుడు ఉమామహేశ్వరరావును పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీనివాసులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ నాయకులు బహిరంగ క్షమాపణలు చెప్పాలి



(మొదటి పేజీ తరువాయి)లోకేష్ అకౌంట్ లోకి వెళ్లడం జరిగిందని అబద్ధపు మాటలు చెప్పడం వైసిపి దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని, మరి నారా లోకేష్ గారి అకౌంట్ కు ఆ డబ్బులు పడినట్లు నిరూపించాలని, లేనిపక్షంలో భేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, నాగ ముని రెడ్డి, పరుశురాం నాయుడు, వాణి, శ్రీహరి, శ్రీను, ఎస్సీ నాయకులు రామ్మోహన్ పనులు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని రేప్ చేసినందుకు ఇద్దరికి జీవిత ఖైదు



**సుండుపల్లి మేజర్ న్యూస్: సుండుపల్లి వృద్ధురాలిని రేప్ చేసినందుకు ఇద్దరు ముద్దాయిలకు జీవిత ఖైదు, మరియు ఒకొక్కరికి రూ.1,01,000 జరిమానా కడప మహిళా మరియు 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు తీర్పు విధించారు. పోలీస్ ల వివరాల మేరకు.. సుండుపల్లి మండలం పెదినేని కాలువ గ్రామం, తోట హరిజనవాడ కొమ్మ చెన్నమ్మ అనే వృద్ధురాలిని 2022 సంవత్సరంలో నరసింహులు, నవీన్ రేప్ చేసినందుకు జీవిత ఖైదు పడిందని తెలిపారు. ఇలాంటి ఘటనలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. వీరి వెంట కోర్టు కానిస్టేబుల్ ఈశ్వర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.**

## హెచ్చరించినదెవరు ?










**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:**
చిట్వేలి మండలం రాజుగుంట గ్రామంలో సర్వే నెంబరు 6/1లో ఉన్న 25 సెంట్ల గ్రామ కంఠం భూమి కొంచెం అటూఇటుగా రూ.50 లక్షల విలువ చేస్తుంది. అది తమదంటే తమదని రెండు కుటుంబాలు పట్టుబట్టడంతో కొంతకాలంగా వివాదం నడిచింది. ఈ నేపథ్యంలో ఆ స్థలంలో ఇది ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు నాటించారు. అయితే ఓ కుటుంబం దాన్ని ఏమాత్రం ఖాతరు చేయలేదు. పీకి పడేసి దర్జాగా ఆ స్థలం చుట్టూ కంచె వేసేసి స్వాధీనం చేసేసుకుంది. మరో కుటుంబం ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తూనే ఉంది. అయినా వారు వస్తున్నాం.. చేస్తున్నాం.. అంటూ కాలయాపన చేస్తూనే ఉన్నారు. దీంతో రెవెన్యూ అధికారులు బోర్డు నాటి దీని జోలికి వస్తే అరెస్టు చేయిస్తామని గ్రామస్తులను హెచ్చరించారా?, దాన్ని పీకి పడేసిన వారు మా జోలికి వస్తే తాట తీస్తామని అధికారులను హెచ్చరించారా అనేది అర్థం కావడం లేదు. కొందరు అధికార పార్టీ నాయకుల అండతోనే వాళ్లు ఇంతకు తెగించారని ఆరోపణలు ఉన్నాయి.

**మాకు అన్యాయం చేసి కబ్జాకు సహకరిస్తున్నారు,,,,**
**-ననబాల సుబ్బయ్య**

రాజు గుంట లో తమ ఆధీనంలో ఉన్న స్థలాన్ని తమకు న్యాయం చేయమంటే గతంలో అధికారులు అది ప్రభుత్వ స్థలమని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారని, అయితే నేడు హెచ్చరిక బోర్డులను కూడా పీకేసి ఎంచక్కా చదును చేసి హద్దులు వేసుకుంటున్నారని, మరి అప్పుడు ప్రభుత్వ స్థలమైనప్పుడు ఇప్పుడు ఎలా వేరొకరి సొంతమవుతుందని రాజు గుంటకు చెందిన సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ అండదండలు చూసుకొని ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను కూడా పీకేసి మరి దోచుకుంటున్నారని, తాము ఫిర్యాదు చేసిన తాహసిల్దార్ చర్యలు తీసుకుంటామని చెప్పిన ఉదయం నుండి సాయంత్రం వరకు సదరు ప్రభుత్వ భూమిలో చదును చేసుకొని హద్దులు కూడా ఏర్పాటు చేసుకున్నారని, ఇంత దౌర్జన్యంగా కబ్జా జరుగుతున్న పట్టించుకున్న నాథుడే లేరని సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తాను వృద్ధుణ్ణి కావడం కబ్జా చేస్తున్న వారికి రాజకీయ అండదండలు ఉండడంతో ఎన్నో ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని కూడా అడ్డగోలుగా స్వాహా చేస్తున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆయన కోరారు.

**చర్యలు తీసుకుంటాం,,,,**
**తాహసిల్దార్ చిట్వేల్**

రాజుగుంటలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను తొలగించి చదును చేస్తున్నారని తెలిసిన వెంటనే వీఆర్వో అని అక్కడికి పంపించి చర్యలు తీసుకుంటున్నామని, విచారించి తప్పనిసరిగా హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేసి కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు చేపడతామని చిట్వేలు తాహసిల్దార్ తెలియజేశారు.

మొత్తానికి హెచ్చరిక బోర్డులను కూడా తొలగించి లక్షల రూపాయలు విలువచేసే స్థలాలను ఎటువంటి భయం లేకుండా పట్టపగలే చదును చేస్తున్నారంటే మరి వారి వెనక ఎవరున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరి చూడాలి రెవెన్యూ అధికారులు తాము పెట్టిన హెచ్చరికను కూడా తొలగించిన వారిపై చర్యలు తీసుకుంటారు లేక నాయకులు ఒత్తిడికి తలకి పేదలకు అన్యాయం చేసి పెద్దలకు పెత్తనం ఇస్తారో,,,





## ప్రాణ త్యాగానికైనా సిద్ధం అరెస్టు కైనా సిద్ధం

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 1946లో స్థాపించబడింది. గత వైయస్సార్ ప్రభుత్వంలో మండల ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఆరు, ఏడు, ఎనిమిది తరగతులను మండల జడ్పీ హైస్కూల్‌కు తరలిస్తామని ఎన్నికల రావడంతో ప్రతిపాదన తీసుకురావడం జరిగినవి. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా అదే విధంగా చెప్పడంతో చిన్న కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల దగ్గర తల్లితండ్రులు ధర్నా నిర్వహించారు. తల్లిదండ్రులు ఆందోళనలో అరెస్టు కైనా సిద్ధం, ప్రాణ త్యాగానికైనా సిద్ధం ఈ సమస్యను రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు దృష్టికి తీసుకెళ్లడంతో డీఈవో కి చరవాణి ద్వారా ఈ విషయాన్ని మాట్లాడి తప్పకుండా నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన వెల్లడించి కచ్చితంగా ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపినట్లు తెలిపినట్లు స్కూల్ కమిటీ చైర్మన్ ఓర్పు రాజేష్ తమ్మినేని మధుసూదన్ బత్తల సురేష్ తెలిపారు. టిడిపి ప్రభుత్వం స్పందించి న్యాయం చెయ్యాలని పిల్లల తల్లిదండ్రులు కోరుచున్నారు.



## నల్ల సాని యల్లమ్మకు బోనాలు,ప్రత్యేక పూజలు

**కలకడ,మేజర్ న్యూస్:** మండలంలోని నడిమిచర్ల గ్రామదేవత నల్లసానియల్లమ్మ తల్లికి బోనాలు పట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడాదికి ఒక్కసారి చేపట్టే జాతరను శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు పంచాయతీలోని నడిమిచెర్ల,అగ్రహారం, వడ్డిపల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల ప్రజలు ఉదయం ఉపవాస దీక్షలతో పూజలు అన్నదానం రాత్రి చాందిని బండ్లు కట్టి ఆలయ ప్రదర్శన అనంతరం మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## బస్సుల కోసం విద్యార్థుల అగచాట్లు
### -పట్టించుకోని అధికారులు



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** పాఠశాలలకు వెళ్లడానికి విద్యార్థులు నిత్యం ప్రజల కోసం అగచాట్లు పడక తప్పడం లేదు సంబేపల్లి మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉన్నాయి ఈ పాఠశాలకు రాయచోటి పట్టణ సరిహద్దు ప్రాంతం నుంచి విద్యార్థులు పాఠశాలకు వస్తుంటారు వీరికి పాఠశాల సమయానికి బస్సులు లేకపోవడంతో బస్ స్టాప్ ల వద్ద నిరీక్షిస్తున్నారు ఆర్టీసీ అధికారులు బస్సు పాసులు ఇచ్చారు తప్ప బస్సులు తిప్పడం మరిచిపోయారు దీంతో విద్యార్థులు చేసేది ఏమీ లేక ఉదయం సాయంత్రం సమయంలో బస్సులు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది నిత్యం పాఠశాలకు సమయానికి వెళ్ళలేకపోతు న్నామని విద్యార్థులు పేర్కొంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉదయం సాయంత్రం సమయంలో బస్సులను నడపాలని విద్యార్థులు కోరుతున్నారు.

## మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి సిపిఎం

**చిట్వేల్,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం రైతుసంఘం ఆధ్వర్యంలో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి మామిడి రైతులకు భరోసా ఇవ్వాలని అలాగే స్థానిక రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ సెల్ లో స్థానిక తహసిల్దార్ స్పందన కి వినతి పత్రం ఇస్తున్న సిపిఎం మనీ ఆధ్వర్యంలో తాహాసిల్దార్ కు అందజేశారు.



# జిల్లా, నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కొరకు రూ.10 వేల కోట్లు కేటాయించాలి

## - సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ గా 10 వేల కోట్లు కేటాయించి ఈ జిల్లా అభివృద్ధి చేయాలని సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృష్ణ దేవరా అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడి మూడు సంవత్సరాల అవుతున్న ఇంతవరకు ఈ జిల్లా అభివృద్ధి ఏమి జరగలేదని అలాగే రాజంపేట నియోజకవర్గం లో ఉన్న పరిశ్రమలు మూతపడి అది నందలూరు రైల్వే పరిశ్రమ, ఆల్విన్ పరిశ్రమ లు మూతపడిన వాటి స్థానంలో ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో పాలకులు చిత్తశుద్ధి లేకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమంది ఉపాధి పోగొట్టుకున్నారని ఇప్పటికైనా వాటి స్థానంలో ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేసి చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కుటుంబాలను వదిలి గల్ఫ్ దేశాలకు వెళ్లి కూలి పని చేసుకుంటున్నటువంటి యువతకు స్థానికంగానే ఉపాధి దొరుకుతుందని అన్నారు. అలాగే ఈ ప్రాంతం లోని రైతాంగం నిత్యం పంటలు పండించుకోవాలన్నా మూడు దశాబ్దాల కాలంగా నిర్మాణం కానీ గాలేరు నగరి ప్రాజెక్టును పూర్తి చేసి రైతాంగానికి నీరు అందించాలని అన్నమయ్య ప్రాజెక్టును సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా సత్వరమే ప్రాజెక్టు నిర్మాణం చేయాలని కడప చెన్నై నేషనల్ హైవే పనులు వేగవంతం చేసి రహదారి ప్రమాదాలను నివారించాలని రాజంపేట కోడూరులో ఉన్నటువంటి దేవస్థానాలను పర్యాటక రంగాలను అభివృద్ధి చేసి టూరిస్ట్ హబ్ గా చేయాలని రాజంపేట పట్టణంలో ట్రాఫిక్ పెరిగినందున ఆ సమస్య పరిష్కారానికి




చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వీటితో పాటు ఈ జిల్లాలో లభ్యమయ్యే సహజ వనరుల ద్వారా హార్టికల్చర్ పంటల ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఈ జిల్లాలో మూతపడినటువంటి పరిశ్రమల ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని హంద్రీనీవా సుజల స్రవంతి పనులు వేగవంతం చేసి రైతాంగానికి నీరు అందించాలని దానితోపాటు వెలిగల్లు జూరికోన ప్రాజెక్టుల కుడి ఎడమ కాలువలు సత్వరమే పూర్తిచేయాలని ప్రపంచ ప్రఖ్యాతిగాంచినటువంటి మంగంపేట బైరటీస్ దొంగల నుండి కాపాడాలని ఈ జిల్లాలోని లభించే ఎర్రచందనం ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఓబులవారిపల్లి కృష్ణపట్నం రైలు మార్గంలో ప్రజా రవాణా కొరకు రైలను నడపాలని కడప బెంగళూరు రైల్వే లైను పాత అలైన్మెంట్ ప్రకారం రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు వీటి సాధన కొరకు ఈనెల 20వ తేదీన లక్ష సంతకాల సేకరణ 23 వ తారీఖున సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం కు కావున ఈ జిల్లాలోని అధికార పార్టీ నాయకులూ కూడా ఆలోచన చేసి ఈ జిల్లా అభివృద్ధి కొరకు పాటుపడాలని వారు కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, సిపిఎం జిల్లా నాయకులు చిట్వేలి రవికుమార్, హెల్పింగ్ హాండ్స్ నాయకులు రమణ, వైసిపి నాయకులు విశ్వనాథరెడ్డి దండు గోపి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూల భాస్కర్ మహాదేవయ్య పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు నాగేష్,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు నాయకులు వెంకటేష్ పెంచలయ్య మహేష్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పి సుబ్రహ్మణ్యం ఈశ్వరయ్య డప్పు కళాకారుల నాయకులు శివయ్య రైతు సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య ఏఐ ఎస్ఎఫ్ నాయకులు పవన్ కిరణ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటా ఏవోసందీప్



**చిట్వేల్,మేజర్ న్యూస్:** రైతులకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని వ్యవసాయ అధికారి జి. సుధాకర్ తెలియజేశారు. సోమవారం వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ ఉన్నటువంటి వ్యవసాయ అధికారి సందీప్ రైల్వే కోడూరు బదిలీ అయ్యారని రైల్వే కోడూరు నుంచి జి. సుధాకర్ ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రతి పంటలో కూడా మెలుకువలు తెలియపరస్తానని తెలిపారు. అనంతరం అన్నదాత సుఖీభవ ఈనెల 21వ తేదీన రైతు ఖాతాలో పడుతుందని. ఈ లోపల ప్రతి ఒక్క రైతు, సచివాలయంలో ఉన్నటువంటి రైతు భరోసా, కేంద్రాలకు వెళ్లి అక్కడ ఉన్నటువంటి. వ్యవసాయ అధికారి దగ్గర ఈ కేవైసీ తప్పనిసరిగా ఈనెల 20వ తేదీలోగా చేయించుకోవాలని వారు తెలియపరిచారు.

# పేద ముస్లిం బాలురకు ఉచిత ఖిత్నా

**రాజంపేట మేజర్ న్యూస్:** ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాజంపేట వారి ఆధ్వర్యంలో పేద ముస్లిం బాలురకు ఉచిత ఒడుగులు కార్యక్రమం మన్నూరులోని మంగళ వీ ధికి చెందిన షేక్ ముబారక్ కుమారులైన టువంటి షేక్ మహమ్మద్ అమన్ మహమ్మద్ నౌమాన్ అనువారికి ఒడుగులు చేయడం జరిగినది ప్రముఖ డాక్టర్ సలావుద్దీన్ బాలురకు ఒడుగులు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసోసియేషన్ అధ్యక్షులు ఇనాయతుల్లా బాలుర కుటుంబ



యజమానికి ఉచితంగా ఒడుగులు చేయించి మరియు మందులతో పాటు ఒక ఎర్ర దుప్పటి, నిత్యవసర వస్తువులు ఉచితంగా ఇచ్చారుఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్‌జి ఇనాయతులా మాట్లాడుతూ దాతల సహకారంతో ఉచిత ఒడుగులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్ భాషా మరియు మత పెద్దలు ఒడుగులు చేయించుకున్న కుటుంబానికి మంచి జరగాలని ఆ కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ముజఫర్ అహ్మద్, ఎస్ఎండి కరీం, మోసిన్ ఖాన్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుగవాసి రాజారామ్ ఉన్నత పాఠశాలలో స్వర్గీయ పాల కొండరాయుడు సంస్మరణ సభ



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాయచోటి పట్టణం మాసాపేట శ్రీ సుగవాసి రాజారామ్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు ఉపాధ్యాబృందం రాయలసీమ రారాజు రాయచోటి పెద్దాయన మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ స్వర్గీయ సుగవాసి పాలకొండరాయుడు సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శాలువా కప్పి పూలమాల వేసి ఘనస్వాగతం పలికారు.కార్యక్రమంలో స్వర్గీయ సుగ



వాసి పాలకొండరాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన రాయచోటిలో విద్యకు సరైన సదుపాయాలు లేనందున మా పూర్వీకులు మాసాపేట యందు అప్పటి ప్రభుత్వం పిలుపుమేరకు ఐదు ఎకరాల స్థలాన్ని మరియు ఐదు లక్షల రూపాయలు విరాళం ఇచ్చి పాఠశాల భవనాలు నిర్మించడానికి సహాయం చేశారు.అప్పటినుండి చుట్టుపక్కల గ్రామాల ఎన్నో వేలమంది విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే క్రమంలో మా తండ్రి సుగవాసి పాల కొండరాయుడు యొక్క విశేష అధికారాలు ఉపయోగించి ఈ పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించారు,తన తండ్రి చూపిన బాటలోనే రాయచోటి నియోజకవర్గ ప్రాంతంలో విద్యా వ్యాప్తికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు, ఈనాడు ఈ పాఠశాల రాయచోటి నియోజక వర్గంలో ఉన్నతమైన పాఠశాలగా ఎదగడానికి ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు అదేవిధంగా ఉపాధ్యాయులు పట్ల మా తండ్రికి ఎనలేని భక్తి గౌరవాలు కలిగి ఉండేవారన్నారు. ఇప్పటికీ నూరు శాతం మంది ఉపాధ్యాయులు మా తండ్రి పట్ల గౌరవ అభిమానులు కలిగి ఉన్నారని చెప్పడంలో నేను గర్వపడుతున్నానన్నారు. ప్రపంచ స్థాయి పోటీకి తట్టుకునేటట్లు విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత మనందరి పైన ఉన్నదని ఆయన అన్నారు. అదేవిధంగా విద్యార్థులు అందరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగితే అత్యున్నత శిఖరాలైనటువంటి ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్లు ఇంజనీర్లుగా ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించే విధంగా ఈ పాఠశాల యొక్క పేరును మీరు నిలబెట్టాలని నేను కోరుకుంటున్నాను. ఆ క్రమంలో విద్యకు సంబంధించి ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికి అయినా నేను ముందుంటానని అదేవిధంగా ఉత్తమ పేద విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం మా తండ్రి పేరుమీద సహాయ సహకారాలు అందిస్తానని సభాముఖంగా తెలియజేస్తు న్నానన్నారు. ఈ సమస్మరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మా కుటుంబ సభ్యులు, గ్రామస్తులుఉపాధ్యాయబృందానికి విద్యార్థిని విద్యార్థులకు నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, సుగవాసి విద్యాధర్, సుగవాసి జానకిరామ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి ఆనంద్,సుగవాసి శ్యామ్ కుమార్, సుగవాసి



నాగేంద్ర, కారంశెట్టి గిరి, చింతం గోపాలకృష్ణయ్య, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, బండకింద మనోహర్, వాకా వాసు, కొండేటి సహదేవ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాయిలో భారత వైమానిక దళంపై అవగాహన కార్యక్రమం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, రాయచోటిలో సోమవారం నాడు భారత వైమానిక దళం ఉద్యోగావకాశాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నుండి వచ్చిన భారత వైమానిక దళానికి చెందిన కార్పోరల్స్ శ్రీ ఎన్. సందీప్ కుమార్ మరియు శ్రీ సురేంద్ర సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వైద్య, శారీరక అర్హతలతో పాటు ప్రవేశ పరీక్షల ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో అవకాశాలు పొందవచ్చని వారు వివరించారు. ముఖ్యంగా ఎయిర్ ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్ కంబైన్డ్ డిఫెన్సె స్కీమ్ యూనివర్సిటీ ఎంట్రీ స్కీమ్ వంటి ఎంట్రీల ద్వారా బీటెక్ విద్యార్థులకు మంచి అవకాశాలు న్నాయని తెలియజేశారు.ఇంజనీరింగ్ బ్రాంచ్ లోని ఎలక్ట్రానిక్స్ మరియు మెకానికల్ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలపై వివరాలు అందజేశారు. కనీసం 60 శాతం మార్కులతో బీటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని, ఎంపిక అనంతరం ఫిజికల్, మెడికల్ టెస్టులు, ఇంటర్వ్యూలు కూడా విజయవంతంగా పూర్తి చేయవలసి ఉంటుందని చెప్పారు.ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత రక్షణ రంగంలో సేవ చేయడం ప్రతి విద్యార్థికి గర్వకారణంగా ఉంటుంది. మన విద్యార్థులు ఇటువంటి అవకాశాలను వినియోగించుకొని దేశ సేవలో భాగస్వాములవ్వాలి"అనిసూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ, ప్లేస్మెంట్ ఆఫీసర్ కొత్తపల్లి ఇంతియాజ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్ పాల్గొన్నారు. వివిధ విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆలయ నిర్మాణాలకు సహకారం

– మండిపల్లి ట్రస్టు ద్వారా రామాలయ నిర్మాణానికి సిమెంటు, కడ్డీలు వితరణ – టిడిపి యువనాయకులు మౌర్యరెడ్డి





**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** గ్రామాలలో ఆలయాల నిర్మాణానికి మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా చేయూతని అందిస్తున్నట్లు టిడిపి యువ నాయకులు మౌర్యా రెడ్డి తెలిపారు. సోమవారం సంబేపల్లి మండలం, నారాయణరెడ్డిగారి పల్లె గ్రామం ఎర్రగుంట్లహరిజనవాడలో రామాలయం నిర్మాణానికి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా టిడిపి నాయకులు మౌర్యరెడ్డి సిమెంటు కడ్డీలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మౌర్యా రెడ్డి మాట్లాడుతూ యర్రగుంట్ల హరిజనవాడ గ్రామ ప్రజల కోరిక మేరకు ఈ గ్రామంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే రామాలయం నిర్మాణానికి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా సిమెంటు కడ్డీలు ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఆలయాల నిర్మాణాల ద్వారా ప్రజలలో ఆధ్యాత్మిక భావనలతో పాటు భక్తి భావం పెంపొందించవచ్చు అన్నారు. టిడిపి నాయకులు శేఖర్ రెడ్డి,నరసింహంనాయుడు,రాజు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

**సంబేపల్లి మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజన్లో రైతులు వేరుశనగ పంట సాగు చేసుకునేందుకు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు సబ్సిడీ కింద విత్తన కాయలుపంపిణీ చేసినట్లు టిడిపి నాయకులు యువ గళం సిద్ధారెడ్డి తెలిపారు. గురువారం సంబేపల్లి మండలం నాగిరెడ్డి గారి పల్లి పంచాయతీ లోని సచివాలయం నందు టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను అందజేశారు. ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తున్నవేరుశెనగ విత్తన కాయలను రైతులు సకాలంలో తీసుకువెళ్లి పంట సాగు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు కార్యకర్తలు సచివాలయసిబ్బందితదితరులు పాల్గొన్నారు.



# కన్నులపండుగలా భూమికపల్లి చెన్నకేశవ స్వామి జాతర

– హాజరైన వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పోతబోలు పంచాయతీ, భూమికపల్లి ప్రజల ఆరాధ్య దైవం చెన్నకేశవ స్వామి జాతర సోమవారం అత్యంత వైభవంగా జరిగింది.స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ జాతరకు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ,గ్రామస్థులు సర్పంచ్ ఈశ్వరయ్య ఆద్వర్యంలో నిస్సార్ అహమ్మదుకు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ చెన్నకేశవ స్వామి జాతర కన్నుల పండుగలా జరిగిందని,స్వామివారి ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సర్పంచ్ ఈశ్వరయ్య,భాస్కర్,లక్ష్మన్న,రెడెప్ప,కేశవ,జొన్న రాజన్న,రత్నమయ్య, సుధాకర్కృష్ణప్ప, మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లె మహేష్ బాబు,నర్సింహులు,వైసిపి నాయకులు హాజరయ్యారు.

# తంబళ్లపల్లె తహసిల్దార్‌గా శ్రీనివాసులు...



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల తహసిల్దార్‌గా శ్రీనివాసులు సోమవారం కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని సహచర రెవెన్యూ ఉద్యోగులు తనకు పూర్తి సహకారం అందించాలని రైతులను వారి సమస్యలపై కార్యాలయాలు చుట్టూ తిప్పించుకోరాదని అదే విధంగా రెవెన్యూ తో పాటు ఇతర సమస్యలపై అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయనను కార్యా లయ సిబ్బంది ఘనంగా సత్కరించి స్వాగతించి శుభాకాంక్షలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండల టిడిపి నాయకులు తహసిల్దార్‌కు పూలమాల వేసి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తులసీదర్ నాయుడు, దేరంగుల చంద్ర, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, సోమశేఖర్, రామచంద్ర, జగదీష్, సుధాకర్ రెడ్డి, సామి రెడ్డి, రెడ్డప్ప, రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు తల్లికి వందనం

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



**వీరబల్లి ,మేజర్‌న్యూస్ :** పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లికి వందనం ఎంతో తోడ్పాటునందిస్తుందని మండల టిడిపి అధ్యక్షులు ఎం .భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. తల్లికి వందనం సంక్షేమ పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు 67 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సేవలను గుర్తు చేసుకుంటూ సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేయడం జరిగింది. మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కరికి మాత్రమే అందించి తల్లిదండ్రులకు తీవ్ర ఆవేదన మిగిల్చారన్నారు. ఆ వైసీపీ ప్రభుత్వంలో ఇంటిలో ఎంత మంది పిల్లలు ఉన్నా ఒకరు మాత్రమే చదువుకోవాలని తరహాలో అమ్మ ఒడిని అందించి వంచించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగభూషణం నాయుడు, రామ్మోహన్ రెడ్డి, నాగసుబ్బయ్య నాయుడు, సర్పంచ్ లు నాగార్జున చారి, రామాంజనేయులు, మహిళా విభాగం అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, జనసేన, బిజెపి మండల కన్వీనర్లు వెంకటేష్ అనంతరాజు,సిద్దిరాజు, నేతి రమేష్ బాబు, ధర్మారెడ్డి ,ఈశ్వర్ రెడ్డి, నందకుమార్ నాయుడు, భాస్కర్ రాజు,విరామృత నాయుడు, ప్రసాద్ రాజు, నాగప్ప నాయుడు, మైనార్టీ నాయకులు దస్తగిరి, గంగయ్య, రాంప్రసాద్ నాయుడు, శ్రీనివాసులు, రమణ నాయుడు, సీతారామరెడ్డి, లక్ష్మి రెడ్డి, రాచ రాయుడు ,రెడ్డప్ప నాయుడు, నాగభూషణం, ఆంజనేయులు, ధర్మయ్య,యువ నాయకులు సాయి రాజు, పవన్ కళ్యాణ్, రమణ, రాహుల్ రెడ్డి, రాజేంద్ర రాజు, అలీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి

– మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**పీలేరు మేజర్ న్యూస్** : మామిడి రైతులకు వ్యాపారస్తులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆయన సోమవారం నేటి దినపత్రిక సూర్య విలేకరితో చర వాణిలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించారని అలాగే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో మామిడి రైతులకు, వ్యాపారస్తులకు గిట్టుబాటు ధర కల్పించారు. ఎరువులు క్రిమిసంహారక మందులను ఆయన మంజూరు చేయించి రైతులు అండగా ఉండి ఆయన నెలకొల్పిన రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించారని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం ఎన్నడూ లేని విధంగా మామిడి పూత వచ్చిందని అయితే వాతావరణం అనుకులించ నందున మామిడి పూత మొత్తం రాలిపోయి ఐదు శాతం మాత్రమే పంట దిగుబడి వచ్చిందని మంచి ధరలు ఉంటాయని రైతులు , దళారీ వ్యాపారస్తులు ఆశపడ్డారు. అయితే ధరలు లేకపోవడంతో నిరాశే మిగిలింది. అన్ని రకాల మామిడికాయలు టన్ను పదివేల రూపాయలకు మించలేదు. పల రసాల ఉత్పత్తిదారులు కూడా కొనుగోలుకు ఆసక్తి చూపలేదని, కనీసం తోతాపూరి మామిడి కి టన్ను 15వేల రూపాయలకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు.

# సబ్సిడీ వేరుశెనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

– మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలతి



**కలికిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వం అందించే సబ్సిడీ వేరుశనగ విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలతి అన్నారు. సోమవారం సచివాలయం 3 పరిధిలోని చెరువు ముందర పల్లి, అచిపిరెడ్డివారిపల్లి, చింతమాకులపల్లి గ్రామాల్లోని రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అందులో భాగంగా రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నారని అలాగే అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు నగదు కూడా ఇస్తున్నారని అర్హులైన ప్రతి రైతు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడునిజాముద్దీన్,మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ శ్రీనివాస్ వర్మ, టిడిపి నాయకులు సిద్దు, దినకర్,వెంకటనారాయణరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలోనే మెరుగైన విద్య

– గుట్టపాలెం మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి



**కలికిరి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని గుట్టపాలెం మాజీ సర్పంచ్, టిడిపి నాయకుడు వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుట్టపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా మిత్ర స్టూడెంట్ కిట్స్ ను ప్రధానోపాధ్యాయులు ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సౌకర్యాలు కల్పించారని, అందులో భాగంగా విద్యా మిత్రా కిట్లను ఉచితం గా పంపిణీ చేయడంతో పాటు తల్లి దీవెన పథకం కింద ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు డబ్బులు కూడా ఇస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకొని వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, గుట్ట పాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులు అందరికీ ప్రభుత్వ పథకాలు

దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మరియు మండల అధికారులతో కూటమి నాయకులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తల్లికి వందనం పథకం అర్హులై ఖాతాల్లో డబ్బులు జమ కాని వారి అర్జీలను స్వీకరించారు.ఈ సమస్యపై చర్చించి వచ్చేనెల 5వ తేదీ వరకు వారి సంబంధిత గ్రామ సచివాలయంలో తల్లికి వందనం పథకం అర్హులై డబ్బులు జమ కాని వారు వారి అర్జీలను స్వీకరించాలన్నాను, అర్హుల అందరికీ ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు మరియు బ్యాంకులో అకౌంట్లు తప్పనిసరి ఉండాలని మరియు బ్యాంక్ అకౌంట్ కి వారి వారి ఆధార్ కార్డును లింక్ చేసుకోవాలని తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చేసిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించి ప్రతి ఒక్క సమస్యను తీర్చే బాధ్యత తీసుకుంటామని మరియు భూ సమస్యలు మరియు ప్రజల సమస్యలపై వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మండలాల అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్ఏ సమస్యలపై రాష్ట్ర పరిధిలో జరుగుతున్న ధర్నాకు వీఆర్ఏలు మద్దతు

### ఎమ్మార్వో మహబూబ్ చాంద్‌కు వినతి పత్రం అందజేత



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల వీఆర్ఏలు రామ రెవిన్యూ సహాయ కుల సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం నుంచి ఈనెల 24వ తేదీ వరకు ఎమ్మార్వో ఆఫీస్ నందు వీఆర్ఏ సమస్యలపై ధర్నాను చేయదలచామని సుండుపల్లి మండల వీఆర్ఏలు ఎమ్మార్వో మహబూబ్ చాంద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల అధ్యక్షుడు నాగ రాజా,వీఆర్ఏలుఅల్లాబకాష్, రామచంద్ర, ఎస్ రమణ,మల్లికార్జున, శంకరయ్య, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట మండలంలోని డంపింగ్ యార్డ్‌కు బందోబస్తు




**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** గత పది సంవత్సరాల కాలంలో ఎప్పుడు కూడా పంచాయతీ కార్యదర్శి వారు వీధులు తిరగలేదు. ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మా విలేకర్ల సంఘం కూడా పరిశీలించిన కూడా గ్రామాలలో పారిశుధ్యము పై ప్రత్యేక దృష్టి సారించి మండలంలోని మొట్టమొదటగా చెత్త సంపద కేంద్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసివర్మీకంపోస్ట్ కూడా తయారు చేసి నారు. ఐ వి ఆర్ ఎస్ భాగంగా ప్రతిరోజు ఉదయం ఆరుగంటలకిశానిటేషన్‌పనులను పరిశీలించి గ్రామంలో ప్రతి పౌరుని పలకరిస్తూ వారికి కావలసిన సమాచారాన్ని చెప్పుచు ప్రభుత్వ అభివృద్ధికార్యక్రమాలనుముందుకు నడిపిస్తున్నాడు దాదాపు జనం మరణం సర్టిఫికెట్లు చదువుకున్న విద్యార్థులు పోయిన వెంటనే ఇలాంటిఇబ్బంది లేకుండా వారికి కావాల్సిన సర్టిఫికెట్లపై సంతకాలు చేస్తూ పెద్దలతోనే కాకుండాచిన్నపిల్లలుకూడా నిజాయితీ కార్యదర్శి మంచివారు అని పేరు తెచ్చుకున్నారు.



# అన్నదాత సుఖీభవకు ఈ కేవైసీ తప్పనిసరి

### – వ్యవసాయ అధికారిణి హేమలత



**కలికిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వం రైతులకు అందించే అన్నదాత సుఖీభవ కు ఈ కేవైసీ తప్పనిసరి అని నూతన వ్యవసాయ అధికారిని హేమలత తెలిపారు. సోమవారం నూతన వ్యవసాయ అధికారిణిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతు పట్టాదారు పాసుపుస్తకం లేక వన్ బి ఆధార్ కార్డు సెల్ఫోన్ తీసుకుని తమ గ్రామపంచాయతీ పరిధిలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఈకేవైసీ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కేవైసీ చేయనియడల అన్నదాత సుఖీభవ డబ్బులు రైతులకు అందవని తెలిపారు. కావున ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# చిరుధాన్యాలపై చిన్న చూపు స్థలం సేకరించారు

### – పరిశ్రమ స్థాపించడం మరిచారు



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరులో రూ.5 కోట్లతో చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా చిరుధాన్యాల సాగు, సాగు చేసిన రైతులకు అధిక ఆదాయం, వాటిలో విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు పీలేరులో రూ.5 కోట్ల వ్యయంతో చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు 2023 జూన్ నెలలో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పీలేరులోని ఆయిల్ సీడ్స్ ప్రాంగణంలో ప్రభుత్వం స్థలాన్ని కేటాయి ంచింది. 2023 జూన్ నుంచి ఇప్పటివరకు ఈ స్థలంలో ఎటువంటి పురోగతి లేదని ప్రకృతి వ్యవసాయ నిపుణులు, జిల్లా విజిలెన్స్ మరియు మోనిటరింగ్ కమిటీ సభ్యులు బోదీషా వలి అన్నారు. అన్నమయ్య జిల్లానే కాకుండా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వేలాది మంది రైతులు చిరుధాన్యాలు సాగు చేయడం జరుగుతుంది. పండించిన పంటను ముడి సరుకుగా కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి అమ్ముకోవడం ద్వారా రైతులు మరింత ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని కాబట్టి సంబంధిత జిల్లా అధికారులుదీనిపై దృష్టి సారించి పీలేరులో చిరుధాన్యాలప్రాసెసింగ్‌యూనిట్ను త్వరగా స్థాపించి రైతులను ఆర్థికంగా ఎదిగేటట్లు చూస్తారని బోధిషా వలి ఈ సందర్భంగా కోరారు.

# రాజంపేట చేరుకున్న బలిజల రిజర్వేషన్ పోరాట యాత్ర



### – ఉద్యమ నేతలకు రాజంపేటలో ఘన స్వాగతం

**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో బలిజలకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఒంగోలు కాపు యువ నేత నాసా ప్రసాద్, తిరుపతి జిల్లా కాళహస్తి కి చెందిన కే బి టి దాని రాఘవయ్య తదితరులు చిత్తూరు నుంచి సాగిస్తున్న పాదయాత్ర సోమవారం రాజంపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి రాజంపేటకు చెందిన బలిజ యువనేత తోట వెంకట ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. రాజంపేట వడలానికి చెందిన పలువురు నాయకులు ఉద్యమనేతలకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాసా ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం వెనివెంటనే బలిజలకు రిజర్వేషన్ సౌకర్యాన్ని పునరుద్దించాలన్నారు. తాము ఈనెల 28వ తేదీ చిత్తూరు నుంచి కొనసాగిస్తున్న ఈ పాదయాత్ర నెల్లూరు, వెంకటగిరి ,రాపూరు చిట్వేలి మీదుగా సాగిస్తున్న ఈ పాదయాత్ర అన్నమయ్య జిల్లా రాజంపేటకు చేరుకుందన్నారు. రాష్ట్రంలో కాపులు బలిజలు తెలగలు 50% మంది ఉన్నారని గతంలో తమకు కేటాయించిన రిజర్వేషన్లు వెంటనే పునరుద్దించాలని డిమాండ్ చేశారు. తమ పాదయాత్ర అమరావతికి చేరుకుని అక్కడ ముఖ్యమంత్రికి ఉపముఖ్యమంత్రి కి వినతి పత్రాలు ఇస్తామన్నారు. రిజర్వేషన్లు పునరుద్ధరించే వరకు తమ ఉద్యమాన్ని ఆపబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ సంఘం నేత చిట్వేలి కి చెందిన చెందిన మస్తాన్ రాయల్, రాజంపేట బలిజయువనేతమనఅభిరెస్టారెంట్ అధినేత తోట వెంకట్ ఊటుకూరు యువనేతనామ నరసింహ బలిజ సంఘ యువనేతలు జవ్వాజి సాయి, కుసులూరు హరికృష్ణ, ఆనందాల సన్నీ, రమేష్, మలిశెట్టి సాయి, మల్లిశెట్టి నరేష్, మల్లీశెట్టి గోవర్ధన, భువనగిరి పల్లి మల్లి పాల్గొన్నారు.

# విద్యార్థులకు కిట్లు పంపిణీ



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు కే రామిగానిపల్లి పాఠశాలలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన విద్యా కిట్లను స్కూల్ కమిటీ చైర్మన్ బాలరాజు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, వస్తు సామాగ్రి కిట్లు పంపిణీ చేశారు. స్థానిక టీచర్ పద్మలత పదోన్నతి పై వెళ్లిన సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించి ఆమె సేవలను కొనియాడారు.ఈ కార్యక్ర మంలోటిడిపిఅధ్యక్షుడు సురేంద్ర, భూమిరెడ్డి, సోమశేఖర్, వెంకటరమణ, టీచర్ హరినాథ్ రెడ్డి ,టిడిపి,కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యండి

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామపంచాయతీకి సంబంధించిన సమస్యల మీద ఆర్ అండ్ ఆర్ సెంటర్ల నందు ఈరోజు ఉదయం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు గతంలో రేషన్ బియ్యం కాపుపల్లి నందు పంపిణీ చేసేవారు మరియు అగ్రహారం నందు పంపిణీ చేసేవారు అదేవిధంగా పంపిణీ చేయాలని మరియు డేంజర్ జోన్ గ్రామాలుగా విభజించబడిన అగ్రహారం ప్రస్తుతం రేషన్ పంపిణీ చేసే స్థలం నుంచి అగ్రహారానికి నాలుగు కిలోమీటర్ల దూరం మరియు హరిజనవాడ, అరుంధతివాడ కాపుపల్లికి రెండు కిలోమీటర్ల దూరం ఉన్నందువలన గతంలో ఏ విధంగా ఆ గ్రామాల్లో రేషన్ షాపు పంపిణీ చేస్తా ఉన్నారు అదేవిధంగా చేయవలసిందిగా సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన డిఆర్‌సిసి, రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీనివాసులు, కవులూరి శివకృష్ణారెడ్డి, రాజా ,సుబ్రమణ్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కువైట్లో నరకయాతన పడుతున్న యువతి పుష్ప

**కేవిపల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం గ్యారంపల్లి కి చెందిన పుష్పా అని యువతి తనకున్న ఇద్దరు బిడ్డల చదువుల కోసం గత నెల 27వ తేదీన పీలేరు నుంచికువైట్లో వెళ్లింది ఈమె తల్లిదండ్రులు కృష్ణయ్య, పార్వతి, పీలేరు చెందిన సురేష్, స్వరాజ్ ఏజెంట్లు నమ్మి అక్కడికి వెళ్లింది. కువైట్లో ఒక సెటు కు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని వారి పోషణ నిమిత్తం నెలకు110 దినార్లు ఇస్తామని నమ్మబలికి నన్ను పంపారు. తీరా అక్కడికి వెళ్లిన తర్వాత అదే ఇంట్లో 8 మంది ఉ న్నారని వారు చెప్పే పనులు వినలేదని నాకు నానా హింసలుపెడుతూకొట్టి రూములో బంధించారని నేను వెళ్ళిపోతానని వారిని వేడుకోగా 2000 దినార్లు ఇస్తే పంపిస్తామని చెప్పారని అయితే అంత డబ్బు నా దగ్గర నా దగ్గర లేదని ఆమె తన ఆవేదనను చానల్స్ కు తెలిపింది. ఇక్కడ నరకాన్ని అనుభవిస్తున్నానని సేటు ఇంట్లో ఉన్న ప్పటికీ వారికి చిన్న బిడ్డలు



లేరని ఆ సేటు రూములో బంధించి కొట్టడం , హింసించడం చేస్తున్నాడని ఇక్కడే చనిపోవాలని ఉందని, అయిన నా బిడ్డలను సంరక్షిం చుకోవాలని ఉద్దేశంతో తిరిగి నా గ్రామానికి చేరుకోవాలని ఆ యువతి రోదిస్తున్న తీసిన సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. ఒక ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాలాంటి బాధి తులను ఎంతో మందిని గల్ఫ్ కంట్రీ నుంచి వెనక్కి రప్పిం చారని నన్ను కూడా ఆయన మా గ్రామానికి రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగాను చానల్స్ ద్వారాను కోరుతున్నది.

# కూటమి ప్రభుత్వం చెప్పేది కొండంత...చేసేది గోరంత

– వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ విమర్శలు – జగన్ అంటే నమ్మకం..చంద్రబాబు అంటే మోసం పుస్తకావిష్కరణ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఎపిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందారని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.సోమవారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలసి జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం పేరుతొ ముద్రించిన పుస్తకాలను విడుదల చేశారు.ఈ సందర్బంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ఇచ్చిన సూపర్11 హామీలను అమలు చేసిన ఊసే లేదన్నారు.వైసిపి అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 90 శాతం హామీలు అమలు చేసిందని స్పష్టం చేశారు.మదనపల్లి కేంద్రంగా జిల్లాను ప్రకటిస్తామని,రాయచోటిలో అన్నమయ్య జిల్లా అలాగే కొనసాగుతుందని,రాజంపేట ను జిల్లాగా ఏర్పాటు చేస్తామని చెప్పిన చంద్రబాబు హామీ ఎంతవరకు వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు.బిటి కళాశాలను యూనివర్సిటీగా మారుస్తామని, మదనపల్లికి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలను తీసుకు వస్తే,ప్రస్తుతం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని నిర్వీర్యం చేసి వైద్య సేవలు పేదలకు అందని దుస్థితి నెలకొందన్నారు.మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తే తాము సైతం ప్రజల్లోకి వచ్చి పోరాడుతామన్న ఎమ్మెల్యే హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీ కేంద్రంతో మాట్లాడి కేంద్రీయ విద్యాలయాన్ని



మదనపల్లి తీసుకువస్తే,అందుకు కేటాయించిన స్థలం నేడు అన్యాక్రాంతమవుతుందని దుయ్యబట్టారు.స్థలంలో వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.అలాగే మైనార్టీలకు కేటాయించిన షాదీ మహల్ నిర్మాణ పనులు పూర్తి చేయడంలో జరుగుతున్న జాప్యంపై మండిపడ్డారు.మదనపల్లిలో ట్రాఫిక్ పెద్ద సమస్యగా మారిందని వెంటనే దీనికి పరిష్కారం చేయకపోవడం ఎమ్మెల్యే చిత్తశుద్ధికి నిదర్శన మన్నారు. సిటిఎం రోడ్లో చెట్లను తొలగించిన అభివృద్ధి పనుల పురోగతిపై ఇప్పటివరకు ఏం జరిగిందో స్పష్టత లేదని నిలదీశారు. మదనపల్లి – నిమ్మనపల్లి రామ సముద్రం రోడ్లను వెంటనే డబల్ రోడ్లుగా మార్చే ప్రతిపాదన అమల్లోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేయాలన్నారు.సిటిఎం రోడ్డులోనూ మరియు తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ప్రజల సౌకర్యార్థం మరుగు దొడ్లు,మూత్రశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.చేనేత కార్మికులకు నేడు వ్యాపారాలు లేక దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని, చేనేత రంగాన్ని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ప్రశ్నించారు.అలాగే నేడు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు మద్దతు ధరలు లేని కారణంగా తీవ్రంగా నష్టాలు చవిచూస్తున్నారని కావున లోకేష్ పాదయాత్రలో చెప్పిన కోల్డ్ స్టోరేజీ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసే హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.అంతేకాకుండా మామిడి అల్లనేరేడు పంటలకు నేడు గిట్టుబాటు ధరలు లేక రైతులు, వ్యాపారులు నష్టపోతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఎమ్మెల్యే చెప్పిన విధంగా ఐటి హబ్, స్పోర్ట్స్ కోర్టు, కోమిటి వాని చెరువు లో బోట్ క్లబ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో తోపుడు బండ్లకు గేటు వసూలు చేయమని నేడు చేస్తున్న వసూళ్ల పైన సమాధానం చెప్పాలని నిలదీశారు.ప్రజల కిచ్చిన హామీలను అమలు చేసే వరకు వైయస్సార్సీపి తరపున ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలతోపాటు మరో 143 వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వాటిని అమలు చేయడంలో మాత్రం దృష్టిపెట్టడం లేదన్నారు.వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం వల్లనే కదలిక వచ్చి తల్లికి వందనం నిధులను విడుదల చేసిందన్నారు.మాజీ ఏపీఎండిసి చైర్పర్సన్ షమీమ్ అస్లాం మాట్లాడుతూ ఒక బిడ్డ కుటుంబాలకు అనర్హులను చేసి,ముగ్గురు నలుగురు ఉన్న కుటుంబాలకు డబ్బులు వేసి చేతులు దులుపుకోవడం అన్యాయమని నిప్పులు చెరిగారు.మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని దానిని పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యాన్ని ఎండగట్టారు. షాపింగ్ మాల్స్ అనుమతులు ఇచ్చే విషయంలో పార్కింగ్ ను పరిగణలోకి తీసుకోకుండా ఇస్తున్న అనుమతులను ఆక్షేపించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు బీరంగి రేవతి,నాయకులు బి.ఎ.ఖాజా, పవన్ తేజ,మల్లికార్జున రెడ్డి,శారదా రెడ్డి,ప్రసాద్ బాబు,మహేష్,పాల్ చంద్రశేఖర్,వెంకట శివారెడ్డితో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ,ఎంపీడీవోలకు సన్మానం

– నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కూటమి నాయకుల ఆహ్వాన సత్కారం



**వీరబల్లి,మేజర్ న్యూస్ :** వీరబల్లి మండలానికి ఇటీవల నూతనంగా బదిలీపై వచ్చిన మండల తహసీల్దార్ ఖాజాభీ, ఎంపిడిఓ జవహర్ బాబు లను సోమవారం మండల టీడీపీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ మేరకు వారు తహసీల్దార్, ఎంపిడిఓ లను విడివిడిగా వారి వారి కార్యాలయాలలో కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఖాజాభీ, ఎంపిడిఓ జవహర్ బాబు లను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మండలోని పరిస్థితులను, సమస్యలు పట్ల చర్చించడం జరిగింది. మండల టీడీపీ అధ్యక్షులు భానుగోపాల్ రాజు పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మండల వ్యాప్తంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి లాంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులతో అన్నారు. మండల వ్యాప్తంగా ఎలాంటి న్యాయపరమైన భూ సమస్యలు ఉన్నా తమ దృష్టికి వస్తె వెంటనే పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తహసీల్దార్ ఖాజాభీ వివరించారు. మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యల పట్ల నివేదిక తెప్పించుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపిడివో జవహర్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ,బిజెపి మండల కన్వీనర్లు వెంకటేష్, అనంతరాజులు పాల్గొన్నారు.



## వేరుశనగ విత్తన కాయలు పంపిణీ



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో సోమవారం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు పరసతోపు ఆర్బికే సెంటర్ మరియు కన్నె మడుగు గ్రామంలోఖరీఫ్ వేరుశెనగ పంటను నమ్ముకున్న రైతులకు విత్తన కాయలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ అంబేద్కర్, డేరంగుల చంద్ర,తులసీదర్ నాయుడు, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి,సోమశేఖర్, రామచంద్ర, సురేంద్ర, సుధాకర్ రెడ్డి, స్వామి రెడ్డి, జగదీష్, రేపనబాబు, భూమిరెడ్డి, రేపన శ్రీనివాసులు, బిజెపి నాయకులు భాస్కర్ రెడ్డి, మదనమోహన్ రెడ్డి, సురేష్ రెడ్డి, రత్న మాలిక, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఏడాది కూటమి పాలన పట్ల రాష్ట్ర ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారు

– ప్రజలకు మంచి చేస్తుంటే వైకాపా నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు – టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి చేసిన ఆరోపణలను టిడిపి నాయకులతో కలసి తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ ఖండించారు.సోమవారం బెంగళూరు బస్టాండులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హామీలు అమల్లోకి రావడం,ప్రజల్లో పాలనపై సంతృప్తి పెరగడంతో ప్రతిపక్షంలో ఆందోళన పెరిగిపోతోందన్నారు.ఎన్నికల వాగ్దానాలలో చెప్పినవి, చెప్పని హామీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దూసుకుపోతూ ఉండటంతో జీర్ణించుకోలేని వైసిపి ప్రజలను మభ్యపెట్టడానికి పుస్తకాల ఆవిష్కరణ పేరుతో ఆరోపణలు చేస్తోందని తీవ్రంగా ఖండించారు. మదనపల్లి మున్సిపల్ చైర్మన్ గడిచిన నాలుగేళ్ల కాలంలో మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు.నేడు ఆమె ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలు వాస్తవ దూరమన్నారు.టిడిపి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతనే పట్టణంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని ఇందుకు సీసీ రోడ్ల నిర్మాణమే నిదర్శనమన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అర్హులైన లబ్ధిదారులందరికి ఆర్థిక సాయం అందిస్తున్న ప్రభుత్వం కూటమిదేనన్నారు.తల్లికి వందనం పథకంలో అర్హత ఉండి రానివారు ఉంటే జాబితాలో లోపాలను సరిచేసి సచివాలయంలో తిరిగి ఆన్లైనులో వివరాలు నమోదు చేస్తే జూలై 5న వారికి ప్రభుత్వం పథకం వర్తించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు.త్వరలోనే మరిన్ని పథకాలు అమల్లోకి రానున్నాయని స్పష్టం చేశారు.అనంతరం టిడిపి నాయకులు



నాగూర్ వల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూరేలా సంక్షేమ అభివృద్ధి పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై విమర్శించే నైతిక హక్కు వైసిపికి లేదని తిప్పికొట్టారు. సూదిళ్ళ సుధాకర్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం అమల్లోకి రాగానే రాష్ట్ర ప్రజానీకంలో ఆనందం చూసి జీర్ణించుకోలేని ప్రతిపక్ష వైకాపా ఆరోపణలు చేయడం ప్రారంభించిందని నిప్పులు చెరిగారు.గత ఐదేళ్ల వైఎస్ఆర్సిపి పాలనలో అన్ని వర్గాల ప్రజల హక్కులను హరించే విధంగా దుర్మార్గమైన పాలన సాగించారని విమర్శించారు.కూటమి ప్రభుత్వంలో అన్నివర్గాలకు సముచిత స్థానంతోపాటు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి రాం ప్రసాద్ (స్వామి),చల్లా నరసింహులు,శైలజ,భారతి నాయుడు, చెంద్రాయుడు, చంద్ర శేఖర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# సమస్యకు పరిష్కారం లేకపోతే చావే శరణ్యం

▪ కలెక్టర్ చెప్పిన దొరకని పరిష్కారం ▪ కార్యాలయం చుట్టూ ప్రదర్శనలు చేసి అలుపు వచ్చింది ▪ ఏడాదిగా వాయిదాలతో కాలయాపన ▪ ఇద్దరు తహసిల్దార్‌లు మారారు
▪ మీరైనా నా ఇంటి స్థలం పరిష్కారం చూపండి ▪ స్పందనలో కొత్త తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేత ▪ పరిష్కారం లేకపోతే చావే శరణ్యం ▪ సాంరాజ్ ఆవేదన



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని జిల్లా పరిషత్ క్రీడా మైదానం అనుకొని ఉన్న తన 3 సెంట్లు ఇంటిస్తలం ఆక్రమణకు గురైందని ఎన్ని సార్లు వినతులు తహసీల్దార్లు ఇచ్చిన ఫలితం లేదు అని ప్రస్తుత తహసిల్దార్ అమరేశ్వరికి సాంరాజ్ సోమవారం స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. వివరాలు లోకి వెళ్తే సాంరాజ్ అనే వ్యక్తి ఒక సంవత్సరం నుండి గ్రౌండ్ ప్రక్కన ఉన్న తన 3 సెంట్లు స్థలం ను అక్కడ నివాసం ఉండే ఒక ప్రభుత్వ ఉద్యోగి ఇండ్లీ నిర్మించుకున్నారు అని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు పోగా స్పందన ఆయన అప్పటి తహసిల్దార్ అమర్నాథ్ కు నిర్మించిన అక్రమ కట్టడాలు తొలగించమని ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కు తప్పుడు సమాచారం ఇచ్చి మా అర్జిని పక్కన పెట్టారు. నేను చరిగిన తప్పిదంను రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి అర్జీలు పెట్టిన వారిని కూడా పూర్తి స్థాయిలో పక్కదారి పట్టించారు. అక్కడ ఉన్న నాయకులుకు తహసిల్దార్ భయపడ్డరో.. లేక వారి నుండి లబ్ధి పొందారో అర్థం కానీ పరిస్థితి. నేను సామాన్యుని ఎవరితో పోటీకి పోలేను. నాకు చెందిన ఆ 3 సెంట్ల స్థలం అక్కడ ఎవరిని అడిగినా చెబుతారు. ఈ సమస్యకి మీ ద్వారా అయినా పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యాలయం చుట్టూ ప్రదర్శనలు చేసి చేసి అలసిపోయిన అంటూ వాపోయారు. దయచేసి నా సమస్యపై మీరు శ్రద్ద చూపాలి అని ఆయన విన్నవించుకున్నారు.




# డిపిఆర్ఓ పురుషోత్తం జిల్లాకు చేసిన సేవలు మరువలేనివి



## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ,మేజర్ న్యూస్ :** బదిలీపై వెళ్తున్న డిపిఆర్ఓ పురుషోత్తం జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జేసి ఆదర్శ్ రాజేంద్రన్ తో పాటు పలువురు కొనియాడారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో... సమాచార శాఖ డిపిఆర్ఓ నంద్యాల జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జిల్లాలో డిపిఆర్ఓ తన విధులను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారని, ఆయన జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసే సమీక్ష సమావేశాలు, జిల్లాకు విచ్చేసే విఐపి వీఐపీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమాలు, వాటి లక్ష్యాలు ఉద్దేశాలను ప్రజలకు చేరవేయడం తదితరాలలో సమర్థవంతంగా విస్తృత ప్రచారం చేయడంలో జిల్లా యంత్రాంగానికి తన వంతు సహాయ సహకారాలు అందించేవారని తెలిపారు. జేసి, డిఆర్ఓ, డిఐపిఆర్ఓ, వివిధ శాఖల అధికారులు డిపిఆర్ఓ సేవలను కొనియాడారు. చివరగా డిపిఆర్ఓ పురుషోత్తం మాట్లాడుతూ నూతన జిల్లాలో ఒడిదుడుకులను అధిగమించి జిల్లా నందు తాను విధులు నిర్వర్తించిన కాలంలో జిల్లా కలెక్టర్, జేసి, ఉన్నత స్థాయి అధికారులు, జిల్లా యంత్రాంగం పూర్తిగా తనకు సహాయ సహకారాలు అందించి తోడ్పాటు ఇవ్వడం జరిగిందని, ఇందుకు తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, డిఐపిఆర్ఓ, సిబ్బంది, మీడియా మిత్రుల సహకారంతో సమాచార శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలిగా నన్నారు. సిబ్బంది ప్రతీఒక్కరి సహకారం వల్లే విజయవంతంగా విధులను నిర్వహించామని, ఇక్కడ చేసిన సేవలు ఎంతో సంతృప్తి నిచ్చాయని, ఇందుకు సమష్టి కృషే కారణమని పేర్కొన్నారు. అనంతరం డిపిఆర్ఓ పురుషోత్తంను శాలువలతో కలెక్టరు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, మదనపల్లి, రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, సమాచార శాఖ డిఐపిఆర్ఓ భరత్ కుమార్ రెడ్డి, ఏపీఆర్వో హరినాథ్ నాయక్, జిల్లా అధికారులు, వివిధ మీడియా ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# రాత్రికి రాత్రే షెడ్ కూల్చివేత : ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోట పట్టణంలోని బెంగళూరు రోడ్డులో శుక్రవారం రాత్రి రేకులు షెడ్డును కొందరుజెసిబిలతోకూల్చివేసినసంఘటనపై కేసు నమోదు చేసినట్లు సీఐ జీవన్ గంగాధర్ నాథ్ బాబు తెలిపారు. స్థానిక ముస్లిం స్మశానవాటిక పక్కన ఉన్న రేకులు షెడ్డులో స్థానికుడైన రఫిక్ అద్దెకు తీసుకొని చికెన్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు. వెహికల్‌షెడ్యూల్ ఖాళీ చేసే విషయంలో ఇటీవలకాలంలోవివాదం కొనసాగుతోంది ఈ నేపథ్యంలో పి.టి.యంమండలంమద్దిరెడ్డిగారిపల్లెకుచెందిన చంద్ర మోహన్ రెడ్డి తన అనుచరులతో వచ్చి జెసిబి సాయంతో రాత్రికిరాత్రేరేకులషెడ్డునుపడగొట్టినట్లుబాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. షెడ్డు తో పాటు అందులో ఉన్న వస్తువులు ధ్వంసం చేయడంతో ఐదు లక్షల వరకు నష్టం వచ్చినట్లుఫిర్యాదులోతెలిపారు. బాధితుడు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# ప్రతిభ చాటుకున్న విద్యార్థులకు చెక్కులు పంపిణీ

## – మండల విద్యాశాఖ అధికారి పద్మజ



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవట ంలోని ఎంఈఓ కార్యాలయంలో సోమవారం10, వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు షైనింగ్, స్టార్స్ అవార్డు, నగదు చెక్కులు పంపిణీ చేశామని మండల విద్యాశాఖ అధికారి, పద్మజ తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం నుంచి షేనింగ్, స్టార్స్, అవార్డులను,7 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు, వీరిలో సిద్ధవటం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఏ పల్లవి, ఎం ప్రత్యూష, మాధవరం-1 హ్యాపీ కిడ్స్ హై స్కూల్ నుంచి, ఎన్ శశికళ మౌనిక, శ్రీ నలంద హై స్కూల్ నుంచి పి చంద్రిక, డి భాగ్యలక్ష్మి, సాయి, వి నిత్య ఎంపిక కావడం జరిగింది అన్నారు వీరికి విద్యాశాఖ, తరుపున ఒక్కొక్కరికి రూ, 20, వేల చెక్కులను అందజేశామన్నారు ఈ కార్యక్రమంలో షైనింగ్, స్టోర్స్, అవార్డు ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు హెడ్మాస్టర్ శ్రీరాములు, నలందా స్కూల్ కరెస్పాండెంట్ బాలు గారి వెంకట సుబ్బయ్య విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు


# విలేఖరులు కావలెను

**18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.**

**నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.**

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్**

**8897594213, 9515583664**

# అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధికై ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

– జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలి – సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ 10వేల కోట్లు రూపాయలు కేటాయించాలని, జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని,జిల్లాలో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పుణంనిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ డిమాండ్ చేశారు.సీపీఐ జిల్లా సమితి పిలుపు మేరకు సీపీఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మదనపల్లెలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ విభజించిన అన్నమయ్య జిల్లాలో లభించే ఖనిజ నిక్షేపాల ద్వారా పరిశ్రమల స్థాపన చేయడానికి పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ జిల్లా అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు.అన్నమయ్య ప్రాజెక్టు 2021వ సంవత్సరంలో ఇసుక మాఫియా దాహానికి అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి నాలుగు సంవత్సరాలు అవుతున్నా నేటికీ నూతనంగా నిర్మించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో నూతనంగా ప్రభుత్వ ఆధీనంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి,జిల్లాలో వలసలు నివారించాలని కోరారు.హంద్రీ–నీవా కాలువ పనులు పూర్తి చేసి ప్రతి సంవత్సరం నీళ్ళు వదిలి అనుబంధ చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. గాలేరు–నగిరి కాలువ పనులు ప్రారంభించాలని కోరారు.కడప – బెంగళూరు రైల్వే లైన్ ను రాయచోటి,మదనపల్లి మీదుగా ఏర్పాటు చేయాలని కోరారు.మదనపల్లి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనిని వెంటనే పూర్తిచేసి మదనపల్లి పట్టణ ప్రజలకు త్రాగునీరు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో మామిడి,టమోటా,బొప్పాయి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మదనపల్లి డివిజన్ కార్యదర్శి చంద్రశేఖర్,ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్,మదనపల్లి పట్టణ కార్యదర్శి దేవా,ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవా,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మస్తాన్,కార్యదర్శి చలపతి నాయుడు,వాసు,మల్లికార్జునతదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు తప్పనిసరి

పల్లెనిద్రలో ఎస్సై మహమ్మద్ రఫీ



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని మాధవరం,1 గ్రామపంచాయతీ, పార్వతీ పురం గ్రామంలో మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఆదివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు చోరీల నియంత్రణపై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా మండల ఎస్సై మహమ్మద్ రఫీ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశాలతో, డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచన మేరకు పార్వతీ పురంలో ఆదివారం రాత్రి పల్లెనిద్ర,కార్యక్రమంనిర్వహించి చోరీల నియంత్రణ కొరకై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గ్రామస్తులుఇంటికితాళంవేసిదూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపామని అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనబడితే ఫిర్యాదు చేయాలని మండల ఎస్సై తెలిపారు

# కోమటివానిచెరువు రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టండి

– మునిసిపల్ కమిషనర్ ప్రమీలకు బీవైఎస్ వినతి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణ నడిబొడ్డున ఉన్న కోమటి వానిచెరువు రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీలకు బహుజన యువసేన ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బహుజన్ యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ 20 రోజుల క్రితం కోమటివానిచెరువు రోడ్డును మరమ్మత్తులు చేయించి ప్రజలు కాపాడాలని సబ్ కలెక్టరుకి ఫిర్యాదు చేయగా,సబ్ కలెక్టర్ మున్సిపల్ కమిషనరుకి సమస్యను సిఫార్సు చేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కమిషనర్ కోరడం జరిగిందన్నారు.మదనపల్లి పట్టణంలో ఎక్కువ శాతం జనసంచారం జరిగే కోమిటివానిచెరువు రోడ్డుపై ఎక్కువ శాతం గుంతలు గతుకులు ఏర్పడిపోవడంతో తరుచు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని,ఇరువైపులా ఉన్న ఇనుప సేఫ్టీ రాడ్లు విరిగిపోవడంతో ప్రమాదవశాత్తు వాహనాల అదుపు తప్పితే ఒకవైపు చెరువులోకి,మరోవైపు కింది పక్క ఉన్న రోడ్డులో పడి ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు.మరి అంతటి ప్రమాదకరంగా ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేయించాలని ఫిర్యాదు చేసిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని,ప్రజలు ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని పునీత్ ప్రశ్నించారు. బాధ్యతాయుతగా ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన అధికారులే నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరమని,కొత్త సంవత్సరం పాఠశాలలు ప్రారంభమైన వేళ ఎక్కువ శాతం విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు,వృద్ధులు ఆ రోడ్డుపై ప్రయాణిస్తుంటారని,కావున ఎక్కువ శాతం ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి కొత్త రోడ్డు వేయకపోయినా వెంటనే గుంతలను గతుకులను మరమ్మత్తులు చేయించి ఇరువైపులా సేఫ్టీ రాడ్లు నిర్మించి ప్రజలు ప్రాణాలను కాపాడవలసిందిగా పునీత్ కోరారు.లేనిపక్షంలో ఆ రోడ్డు దగ్గరే బైఠాయించి నిరసన కార్యక్రమం చేపడుతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బహుజన్ యువసేన నాయకులు శ్రీనివాసులు,శశి కుమార్, బాలకృష్ణ,పూర్ణ, వినయ్, నిజాం, బ్రహ్మ,దేవేష్,సాయి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమీక్ష హాజరుపై ఇంత నిర్లక్ష్యమా–16 మందికి మెమోలు

స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి ఆదేశం

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** ఈనెల 21న ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో జరిగే యోగాంధ్ర కార్యక్రమం విజయవంతానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాల యంలో జరిగిన సమీక్షకు వీఆర్వోలతోపాటు నలుగురు ఉద్యోగులు16 మంది హాజరు కాకపోవడం పై స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసి వారికి మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతి సచివాలయ పరిధిలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సహకరించాలని సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధనకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతిశాఖకు చెందిన అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనేలా యంత్రాంగం కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో నిర్లక్ష్యం వహిస్తే సహి ంచేది లేదన్నారు. ఈ సమీక్షలో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఎంఈఓ త్యాగరాజు, ఏఈ వినోద్ కుమార్, డాక్టర్ ముని కుమార్, ఏవో థామస్ రాజా, విజయ్ మండలంలోని అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

